# కవర్ పేజీ కబుర్లు

- కాంతి పాతూరి






శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
www.koumudi.net



ప్రచురణ సంఖ్య: 175


కౌముదికి కవర్‌పేజీలు ప్రత్యేక ఆకర్షణ అని అందరికీ తెలిసిందే.
ఐతే కవర్ పేజ్ డిజైనింగ్ ఎలా చేస్తారు, కవితముందా,
డిజైన్ ముందా - ఇలాంటి ప్రశ్నలు తరచూ అడుగుతుంటారు.
వీటికి సమాధానమూ, కొన్ని కవర్‌పేజీల వెనకాల జరిగిన కృషీ
మీతో పంచుకునే ప్రయత్నమే ఈ కవర్‌పేజీ కబుర్లు.
ఇలాంటి కవర్‌పేజ్ కబుర్లు ప్రతిదానివెనుకా బోలెడన్ని.


పాత రచనలో బాలిగారు కథకి
వేసిన బొమ్మని తీసుకుని


బ్లాక్ అండ్ వైట్ బొమ్మని క్లీన్ చేసి
ఇలా రంగులు వేసి


బాక్ గ్రౌండ్ కోసం గూగుల్ నడిగి


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2016
118వ
సంచిక
కవర్ పేజ్‌కి సిద్ధమౌవుతూ...


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2016
118వ
సంచిక
అమ్మాయిని కవర్‌పేజ్ మీదకి చేర్చి ....


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2016
118వ
సంచిక
అందమైన సీతాకోకచిలుకలు కూడా గూగుల్ నుండే.
ఇక ఎడిటర్ గారు కవిత కోసం వెయిట్ చేస్తూ.....


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2016
118వ
సంచిక
ఎడిటర్‌గారి కవిత నాలుగైదు వడపోతల తరువాత
రెక్కలొచ్చి ఎగురుతున్న
నా భావాల సీతాకోకచిలుకలు -
రంగుపూల మీద వాలడమే కాదు,
వాలిన ప్రతి పువ్వునీ వర్ణభరితం చేస్తాయి..
రెక్కల మీద చుక్కలతో
ప్రకృతికి ప్రేమలేఖలు వ్రాసి -
గరికపోచనీ పలకరిస్తాయి,
గడ్డిపువ్వుకీ పులకింతలిస్తాయి ..!
- కిరణ్‌ప్రభ


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కవితలో ఉన్న గడ్డిపువ్వులు కవర్ పేజ్ మీద లేవని
ఫోటోషాప్‌లో గీసిన తరువాత పూర్తయిన కవర్ పేజ్
అక్టోబర్ 2016
118వ
సంచిక
రెక్కలొచ్చి ఎగురుతున్న
నా భావాల సీతాకోకచిలుకలు -
రంగుపూల మీద వాలడమే కాదు,
వాలిన ప్రతి పువ్వునీ వర్ణభరితం చేస్తాయి..
రెక్కల మీద చుక్కలతో
ప్రకృతికి ప్రేమలేఖలు వ్రాసి -
గరికపోచనీ పలకరిస్తాయి,
గడ్డిపువ్వుకీ పులకింతలిస్తాయి ..!
- కిరణ్‌ప్రభ


ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక
నవంబరు 2004
100 పేజీలు
రు. 20/- :: US $ 6
రచన
ఇంటింటిపత్రిక
క్రొత్త సంవత్సరం కోసం కవర్ పేజ్ డిజైన్
చెయ్యాలి. కరుణాకర్‌గారు వేసిన
ఈ పెయింటింగ్‌ని డిజైన్ చెయ్యొచ్చేమో!


అందులోనుండి అమ్మాయిని
ఒక్కదాన్నే తీసుకుని


బ్యాక్‌గ్రౌండ్ కోసం
గూగులమ్మ దగ్గరకు వెళ్ళి...


శ్రీ
కౌముది
మీ మంచిల్లో సాహితీ వెన్నెల
జనవరి 2009
బ్యాక్‌గ్రౌండ్‌తో సిద్ధమైన కవర్‌పేజ్


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
జనవరి 2009
దీపాలతో దీపావళిని ఆహ్వానించిన
అమ్మాయి, కొత్త సంవత్సరాన్ని మరలా
దీపాలతో ఆహ్వానించలేదుగా..
పోనీ పూలతో ఆహ్వానిద్దామా!



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
జనవరి 2009
ఇలా పూలబుట్టతో స్వాగతిద్దామా...
ఇంకా ఏదో తక్కువైనట్లుంది.
పోనీ ఒక్కో పువ్వుని జారవిడిస్తే...


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
జనవరి 2009
పూలబుట్టలోని ఒక్కో పువ్వుని తీసి
జారవిడుస్తూ కొత్త సంవత్సరాన్ని
ఆహ్వానిస్తూ పూర్తయిన కవర్ పేజ్.
ప్రతి సంవత్సరం కొత్త కవిత రాయాలంటే ఎడిటర్‌గారికి సవాలే..
చూద్దాం ఏం రాస్తారో !


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
జనవరి 2009
జారవిడిచిన పూలని చూసి, ఎడిటర్‌గారికి ఆశాసుమాలు అనే మాట స్ఫురించి
పది నిమిషాలలో వచ్చిన కవిత ఇది.
ఇది చాలా మందికి నచ్చి డౌన్‌లోడ్ చేసుకుని
ఇంటిలో వాల్ పోస్టర్‌లా ప్రింట్ చేయించుకున్నామని చెప్పారు.
మంచు తెరలని చీల్చుకుంటూ
తొలికిరణం..
ఆశా సుమాలు జల్లుకుంటూ
కొత్త సంవత్సరం..!
ఆలోచనలకు వృద్ధాప్యం లేనంతవరకూ
కాల కన్యది నిత్యయవ్వనమే.
చల్లారని సంకల్పం ఉన్నంతవరకూ
అడుగడుగునా జయకేతనమే..!!
- కిరణ్‌ప్రభ

కేలండర్ మారింది. మరో కొత్త సంవత్సరానికి కవర్‌పేజ్ డిజైన్ చెయ్యాలి.
మళ్ళీ ఎడిటర్‌గారిని కొత్త కవిత అడుగుదామా!
పోనీ ఈసారి కవితకి కవర్‌పేజ్ డిజైన్ చేద్దామా!
ఎడిటర్‌గారు ఎప్పుడో రాసుకున్న నాకు అత్యంత ఇష్టమైన కవిత
జ్ఞాపకాల దొంతరలలో తళుక్కున మెరిసింది.
మరి దీని కోసం బాలిగారి బొమ్మలనే వెతకాలి.

హిమసమూహాల శీతల పరిష్వంగంలో ఘనీభవించిన రాత్రి
చలిమంటల వేడిమికి
కరిగి వెలుతురవుతున్న క్షణాల్లో -
చీకటి దుప్పటి కప్పుకుని నిదరోయిన ధాత్రి
వేకువ గుమ్మంలో
ఒళ్ళు విరుచుకుంటున్న వేళల్లో -
జడత్వం నుంచి చైతన్యంలోకి
సుషుప్తి నుంచి మెలుకువలోకి
ప్రకృతి అడుగులు సాగుతున్న సమయంలో -
ఆహ్వానిస్తున్నా..
మనసు ముంగిట్లో
ఆశల రంగవల్లులు దిద్ది స్వాగతిస్తున్నా..
నూతన వత్సరాన్నీ, సంక్రాంతి కాంతినీ
మరో ఉషోదయాన్నీ..!!



ముందు అమ్మాయిని ముగ్గుల్లోనుండి బయటకి తీసుకొచ్చేసాం.
కానీ ముగ్గు రాలేదు. ముగ్గుని వెతకటానికి గూగుల్ ఉందిగా..







జనవరి 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఇంటిని కవర్‌పేజ్ మీదకి చేర్చి, పగలుని రాత్రి చెయ్యటానికి
ఫోటోషాప్‌ని సాయం అడిగితే
ఇదో ఇలా చీకటిని, ఇంటిలోపల చిరు వెలుతురిని కూడా ఇచ్చేసింది.


జనవరి 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ముగ్గులు పెడదామని తెల్లవారుఝామున అమ్మాయి వచ్చేసింది..
కానీ ముగ్గుకావాలిగా.



జనవరి 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
గూగుల్ మంచి ముగ్గునిచ్చేసింది. కవితని కూడా చేర్చేద్దాం ఇక్కడ.
హిమసమూహాల శీతల పరిష్వంగంలో ఘనీభవించిన రాత్రి
చలిమంటల వేడిమికి
కరిగి వెలుతురవుతున్న క్షణాల్లో -
చీకటి దుప్పటి కప్పుకుని నిదరోయిన ధాత్రి
వేకువ గుమ్మంలో
ఒళ్ళు విరుచుకుంటున్న వేళల్లో -
జడత్వం నుంచి చైతన్యంలోకి
సుషుప్తి నుంచి మెలుకువలోకి
ప్రకృతి అడుగులు సాగుతున్న సమయంలో -
ఆహ్వానిస్తున్నా..
మనసు ముంగిట్లో
ఆశల రంగవల్లులు దిద్ది స్వాగతిస్తున్నా..
నూతన వత్సరాన్నీ, సంక్రాంతి కాంతినీ
మరో ఉషోదయాన్నీ..!!


జనవరి 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
హిమసమూహాల శీతల పరిష్వంగంలో ఘనీభవించిన రాత్రి
చలిమంటల వేడిమికి
కరిగి వెలుతురవుతున్న క్షణాల్లో -
చీకటి దుప్పటి కప్పుకుని నిదరోయిన ధాత్రి
వేకువ గుమ్మంలో
ఒళ్ళు విరుచుకుంటున్న వేళల్లో -
జడత్వం నుంచి చైతన్యంలోకి
సుషుప్తి నుంచి మెలుకువలోకి
ప్రకృతి అడుగులు సాగుతున్న సమయంలో -
ఆహ్వానిస్తున్నా..
మనసు ముంగిట్లో
ఆశల రంగవల్లులు దిద్ది స్వాగతిస్తున్నా..
నూతన వత్సరాన్నీ, సంక్రాంతి కాంతినీ
మరో ఉషోదయాన్నీ..!!
అందమైన కవితలో చలిమంటలున్నాయి.
అవికూడా తెచ్చేసి, మరి చీకటిలో వెలుతురు కోసం
ఓ చిన్న లాంతరు కూడా పెట్టేద్దాం.
మొత్తం డిజైన్ చేసాక
ఎడిటర్‌గారు 'నా కవితకి కరెక్ట్‌గా
సరిపోయే డిజైనింగ్'
చేసావు అన్నప్పుడు కలిగిన సంతోషం
అంతా ఇంతా కాదు.




బాలిగారి పాతబొమ్మల్ని రచన పత్రికనుంచి స్కాన్ చేసిన వాటిల్లో ఇది ఒకటి. డిజైన్ చెయ్యటానికి ప్రతి నెలా ఫోల్డర్ ఓపెన్ చేసినప్పుడు ఈ అమ్మాయిని చూడగానే ఏవో భావాలు కనపడుతుండేవి. ఈ అల్లరి పిల్ల ఏదో చెప్పాలని చూస్తోంది. ఎలా డిజైన్ చెయ్యాలి? ఏమి బ్యాక్‌గ్రౌండ్ పెట్టాలి?

ఇదే ప్రశ్న చాలా రోజులు వెంటాడింది.



కవర్‌పేజ్ డిజైన్ చెయ్యటానికి ఐడియా తట్టక ఓ రోజు కాసేపు ఎఫ్.బిలోకి వస్తే సుజాత వేల్పూరిగారి వాల్ మీద కవర్ ఫోటో కొత్తది కనపడింది.

ఆ ఫోటో చూడగానే ఇన్ని రోజులూ 'నన్ను పట్టించుకోలేదేమిటి' అని ప్రశ్నిస్తున్న అల్లరి అమ్మాయి గుర్తుకొచ్చింది. ఎలా అయినా డిజైన్ చెయ్యాలని డిసైడ్ అయి సుజాతగారిని పర్మిషన్ అడిగాను. ఆవిడ ఆ ఫోటో తనకు తెలిసిన నీహారికగారిది అని చెప్పి, ఆవిడ పర్మిషన్ అడిగి నన్ను ఫోటో తీసుకోమన్నారు.

ఇక ఆ కొంటె పిల్లని తీసుకొచ్చేద్దాం.


అతి జాగ్రత్తగా ఆ కోణంగిని బయటకి తీసి
రంగులలోకి మార్చేసి....


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఆగస్ట్ 2012
బ్యాక్‌గ్రౌండ్‌తో కవర్‌పేజ్ రెడీ అయింది.


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఆగస్ట్ 2012
అల్లరి పిల్ల వచ్చేసింది...
వర్షంలో తడిపేస్తావా 'నన్ను' అని
చిలిపిగా ప్రశ్నిస్తే ఈసారి గూగుల్‌ని
ఏమీ అడగలేదుగా గొడుగు పట్టుకొద్దాం అని
అటు వెళ్ళాను.


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఆగస్ట్ 2012
గూగులమ్మ రంగురంగుల గొడుగులు చూపించింది.
ఈ అల్లరి పిల్లకి మాచింగ్ కావాలని పచ్చటి గొడుగు పట్టుకుని,
గొడుగు కర్ర పొడవు లేదని వున్న చిన్నకర్ర తీసేసి పెద్ద కర్ర
అతికించి ఇస్తే ఆమెకు పట్టలేనంత సంతోషం.
"ఇంతందంగా తయారు చేశావు నన్ను. మరి మీ ఎడిటర్ గారు
ఏం కవిత రాస్తారు నా మీద" అని మళ్ళీ ఓ ప్రశ్న వేసింది
ఇదో పెద్ద సవాలే ఆయనకి. వర్షం మీద కొన్ని నెలల క్రితమే
ఓ కవిత రాసారు. మరి ఈసారి....


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఆగస్ట్ 2012
అర్ధరాత్రి నిదలేపి మరీ
'ఇదిగో నీ కవర్ పేజ్ కి కవిత వచ్చేసింది'
అని ఎడిటర్ గారు చెపితే , అది విని వర్షంలో ఆడుతున్న
ఆ అల్లరిపిల్లకు తోడుగా వెళ్ళి తడవాలనిపించింది.
నిజంగా ఈ కవితకు, డిజైనింగ్‌కి వచ్చిన
స్పందన అనూహ్యం. డిజైనింగ్ అయ్యాక
ఈ అల్లరిపిల్ల నన్నెప్పుడూ వెంటాడలేదు.
వర్తమానం జడివానై ముంచెత్తుతుంటే
నవ్వులెందుకని ప్రశ్నిస్తుంది కాలం,
సమస్యలు సుడిగుండమై చుట్టుముడుతుంటే
ఏమిటి నీ ధైర్యమంటుంది లోకం -
నాకు మాత్రమే తెలిసిన నిజమొకటుంది నేస్తం..!
నీ జ్ఞాపకాల గొడుగు కింద ఉన్నంతకాలం
నా గుండెలనిండా వెచ్చదనం!
నీ ఆలోచనలు తోడైనంత సేపూ
నమ్మకమే నా రక్షణ కవచం..!!
- కిరణ్‌ప్రభ




డిజైనింగ్ కోసం రచన కవరు పేజ్ చూస్తే దీపావళి ప్రమిదలు, అమ్మాయిలు ఉన్నారు. దాన్ని అదే విధంగా డిజైన్ చేస్తే స్పెషల్ ఏం ఉంది? ఎడిటర్ గారిని వీళ్ళిద్దరి స్నేహం మీద కవిత రాయమంటే... ముందు వీళ్ళిద్దరినీ క్షేమంగా బయటకి తీసుకొచ్చేద్దాం.



వీళ్ళిద్దరినీ క్షేమంగా
బయటకి తీసుకొచ్చేసాం.
బ్యాక్ గ్రౌండ్ వెదుకుదాం. ఈసారి
గూగులమ్మ సరైన ఫోటోలు ఇవ్వలేదు.
ఎడిటర్‌గారి దగ్గర పల్లెటూరి ఫోటోస్
ఉన్నాయి. పచ్చని పల్లెల
బ్యాక్ గ్రౌండ్ తీసుంటే బావుంటుంది.
వెదుకుదాం...




శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2009
బ్యాక్ గ్రౌండ్‌ని కవర్‌పేజ్ మీదకి చేర్చేసాం...
వాళ్ళిద్దరినీ మంటపం మెట్ల మీదకాకుండా
ఎదురుగుండా ఈ రాయి మీద నిలబెడితే.


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2009
స్నేహితులొచ్చేసారు కానీ వాళ్ళ చేతుల్లోని
దీపాలు పగటి పూట ఎక్కడ పెడతాం.
దీపాలు కాకుండా చేతిలో పూలు లాంటివి
పెడితే ... ఛలో గూగుల్.


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2009
పువ్వులు అడిగితే పూమాల ఇచ్చింది గూగుల్.
బలే అమిరాయి కదా దీపాలు కనపడకుండా...
ఎడిటర్ గారి ముందు ఇంకో సవాల్...


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అక్టోబర్ 2009
చిన్నప్పటి జ్ఞాపకాలతో కవితని అందంగా తీర్చిదిద్దారు ఎడిటర్‌గారు.
నిజంగా ఇందులో రాసినవన్నీ జ్ఞాపకాల మాలలే...
కార్తీక మాసంలో వణికించే చలినీటి స్నానాలు
శివాలయంలో విరుస్తున్న నందివర్ధనాలు
బుసకొట్టిన నాగరాజుకి నమస్కారాలు
ప్రసాదం కోసం చూసిన ఎదురుచూపులు
గుడిమంటపంలో పంచుకున్న కొబ్బరిముక్కలు
తిరునాళ్ళలో కొనుక్కున్న బొట్టు బిళ్ళలు...
అన్నీ కలిపితే అందమైన జ్ఞాపకాల మాల -
బతుకు రొదలో అలసిన రోజు
ఆప్యాయంగా లాలించే జలతారు ఊయల..!!
- కిరణ్‌ప్రభ